# ట్రాఫిక్ నియంత్రణలో ఏఎస్ఐ మస్తాన్ రావు పాత్ర మరువలేనిది





**బదిలీపై వజ్రకరూరుకు వెళ్లిన ఏఎస్ఐ**

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

గుంతకల్లు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్య పట్టణంలో ఏ రోడ్డులో చూసిన విపరీతమైన ట్రాఫిక్ దీంతో ప్రజలుతల్లడిల్లి పోతున్నారుమూడు సంవత్సరాల నుంచి ఏఎస్ఐ మస్తాన్రావు ట్రాఫిక్ ను ఎంతో నియంత్రించారు ఉదయం నుంచి సుడిగాలిలా రోడ్లమీద తిరుగుతూ రోడ్డుకు అడ్డంగా పెట్టిన వాహనాలను ఆయన వెంటనే తీసివేయించి ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడంలో తనకు తానే సాటిగా నిలిచిపోయారు అయితే గత సంవత్సరము నుంచి ఆయన వజ్రకరూరుకు బదిలీ పై వెళ్లారు ఆయన లోటు స్పష్టంగా పట్టణ ప్రజలు కనిపిస్తున్నది సాయంత్రం వేళల్లో పట్టణంలో వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు గాని నాలుగు చక్రాలు వాహనాలు కూడా ట్రాఫిక్ తో వాహనాలు ఎక్కడ నిలిచిపోతున్నాయి కనీసం ఒక్క పోలీసు కూడా ట్రాఫిక్ నియంత్రించేందుకు రోడ్ల పైన కనిపించడం లేదు విపరీతమైన ట్రాఫిక్ తో ప్రజల బాధలు వర్ణనాతీతం ఏఎస్ఐ మస్తానావు గుంతకల్లోస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మానవత్వం పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం





గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు ( శుభోదయం న్యూస్):

ఎస్కేపి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తున్న వందలాది మంది పేద విద్యార్థులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మధ్యాహ్న భోజనాన్ని పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు సహజంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు నూటికి నూరు శాతం పేదవారుగానే ఉంటారు ఈ కళాశాలలో చదివే విద్యార్థులు గుంతకల్ చుట్టుప్రక్కల గ్రామాల నుంచి విద్యను అభ్యసించడానికి కళాశాలకు వస్తుంటారు అయితే వారికి భోజనం చేయడం ఖర్చుతో కూడిన వ్యవహారం ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఏ లక్ష్మయ్య ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన మానవత్వంతో స్పందించి తక్షణమే భోజన ఏర్పాట్లను ప్రతిరోజు విద్యార్థులకు మధ్యాహ్నం వేళల్లో అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు హోటల్లో సైతం తలదన్నే రీతిలో ఈ మధ్యాహ్న భోజనం ఉండడం అన్నం పప్పు రసము పెరుగు తో పాటు ఊరగాయలు కూడా ఉండడం విశేషం ప్రతిరోజు వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు కడుపునిండా భోజనం చేస్తున్నారు ఇప్పటికీ సంవత్సరం పైగా ఈ భోజన కార్యక్రమం కొనసాగుతూనే ఉంది ఎమ్మెల్యే తన మానవత్వం చాటుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య తెలిపారు

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన లాయర్ పై శిక్షించాలి

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**

బ్రహ్మంగారిమఠం మండలం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి నిరసన గా బ్రహ్మంగారిమఠంలోని స్థానిక బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి సర్కార్ భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ అనేక రకమైన దళితులపై దాడులు చేస్తుందని అంతేకాకుండా సనాతన ధర్మం పేరుతో ప్రజల్లో హింసాకాండను ప్రేరేపిస్తూ మతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ దాడులకు పాల్పడుతుందని నేడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ప్రతి భారతీయుడు ఖండించాలని, చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి సుప్రీంకోర్టుపై, భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై, కోట్లాది దళిత బహుజనులపై జరిగిన దాడిగా చూడాలని. చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన ప్రధాన నిందితుడు రాకేష్ కిషోర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగిపోగు రాజన్న, ఓబన్న, చంటి, నడిపెన్న, రాజశేఖర్, లక్ష్మయ్య ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజేత అజయ్ కు అభినందనలు


బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):



స్పోర్ట్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్రహ్మం గారి మఠం మండలంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో అంభేడ్కర్ గురుకుల కళాశాల ఇంటర్ విద్యార్థి కొట్టం అజయ్ నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, హై జంపు మరియు లాంగ్ జంపులలో ప్రథమ స్థానం, అలాగే వంద మీటర్ల పరుగు పందెంలోనూ డిస్కస్ త్రో లోనూ ద్వితీయ స్థానం అలాగే ఖో ఖో మరియు వాలీబాల్ లోనూ ప్రథమ స్థానం సాధించి మొత్తం మండలంలోనే ఆరు మెడల్స్ సాధించాడు. విషయం తెలుసుకున్న విద్యార్థి తండ్రి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్రీ కొట్టం సంజీవ్ మాదిగ గారు మరియు సామాజిక ఉద్యమ నాయకులు,కవి శ్రీ యంబడి ఈశ్వర్ గార్లు బ్రహ్మం గారి మఠం వెళ్లి విద్యార్థినీ అభినందించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు శ్రీ రాయపాటి పాపయ్య గారు మరియు శ్రీ సోమిరెడ్డిపల్లి ప్రవీణ్ గార్లు అజయ్ కి ఫోన్లో అభినందనలు తెలిపి అటుపై జోనల్ గేమ్స్ లో చాంపియన్ చేయడానికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది తమ వంతు విద్యార్థిని ప్రోత్సహిస్తామని వారివురు తెలపడం జరిగింది.

## లారీ ఢీకొని లక్ష రూపాయలు విలువైన ఎనుము మృతి


బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బద్వేల్ పట్టణంలోని మిద్దెల వారిపాలెంలో ఉండే పునగాని పుల్లయ్య కు చెందిన లక్ష రూపాయలు విలువైన ఎనుము లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే చనిపోయింది. రైతు కుటుంబానికి చెందిన పుల్లయ్య ఆ ఎనుము ద్వారా వచ్చే పాలు అమ్ముకొని జీవనం సాగించేవారు. దాదాపు లక్ష రూపాయలు విలువైన ఎనుము చనిపోవడంతో దిక్కుతో స్థితిలో ఉన్నారు. కొత్తగా నిర్మిస్తున్న హైవే రోడ్డుపైకి ఎనుము వెళ్లడంతో అటువైపు నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. అర్ధరాత్రి కావడంతో పుల్లయ్య ఎనుము కోసం ఎదురు చూసి చివరకు అక్కడికి వెళ్లి చూసేసరికి ఎనుము చనిపోయి ఉంది. కొత్తగా వేస్తున్న రోడ్డుకు ఎటువంటి కంచ లేకపోవడంతో ఎ నుములు రోడ్డుపైకి వెళ్లి చనిపోవడం జరిగిందని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎనుము మీద ఆధారపడి జీవించే ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. అధికారులు ఆలోచించి ఆ కుటుంబానికి నష్టపరియాలు చెల్లించాలని కోరుతున్నారు.

## విజయ్ భాస్కర్ రెడ్డి మృతి వైసిపికి తీరని లోటు ఉన్నం వాసుదేవనాయుడు


తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలో రోమల.విజయభాస్కర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడిజిల్లా వైయస్సార్సీపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవనాయుడు తొట్టంబేడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల.సుబ్రహ్మణ్యం విజయభాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాగోలు. వెంకటరమణారెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బాలుకు లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



మండలంలోని దిగువసాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు.బాలసుబ్రహ్మణ్యం జీవిత సాఫల్య పురస్కారం తిరుపతి మహతి కళాక్షేత్రంలో వే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా అందుకున్నారు.విద్య,కళలు, సాహిత్యం మొదలగు రంగాల్లో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ అవార్డు బాలుకి ఇచ్చినట్టు వే ఫౌండేషన్ అధ్యక్షుడు పైడి అంకయ్య అన్నారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం,మహారాష్ట్ర తెలుగు వాచకం లో పాఠ్యాంశంగా నా గేయం రావడం, ఇప్పుడు జీవిత సాఫల్య పురస్కారం లభించండం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మునిరత్నం,రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేషా స్పందన

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆద్వీక ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికైన నిరుద్యోగులకు నియామక పత్రాలను బొజ్జల బృందమ్మ అందజేశారు.అనంతరం బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ బొజ్జల సుధీర్ రెడ్డి నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

